# 50 ఏళ్లు కాంగ్రెస్‌ను నమ్ముకున్నా.. నట్టేట ముంచింది






సత్తుపల్లి: తాపీ యూనియన్ కార్యాలయంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సంభాని, 6వ వార్డులో సండ్ర , గులాబీ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సండ్ర, సత్తుపల్లి రూరల్: ఎమ్మెల్యే సండ్రకు సంఘీభావం తెలుపుతున్న టీబీజీకేఎస్ నాయకులు

- మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్
- ఎమ్మెల్యేగా కాదు.. మీ ఇంటి మనిషిగా సేవ చేస్తా..
- సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య
- తాపీ యూనియన్ ఆత్మీయ సమ్మేళనంలో..
- పతి కోసం సతి, తండ్రి కోసం తనయుల ప్రచారం




సత్తుపల్లి, సత్తుపల్లి రూరల్‌లో సండ్ర సతీమణి మహాలక్ష్మి, తనయులు భార్గవ్, తేజ

సత్తుపల్లి, నవంబర్ 19: 50 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని నిస్వార్థంగా సేవచేసి పార్టీ అభివృద్ధికి కృషిచేస్తే తనను తీవ్రంగా అవమానించారని, కనీసం తనతో చెప్పకుండా వేరే వ్యక్తికి టికెట్ కేటాయించారని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యతో కలిసి వేంసూరు రోడ్‌లోని తాపీ యూనియన్ కార్యాలయంలో జరిగిన యూనియన్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గతంలో నమ్మకంగా ఉండేదని, కానీ నేడు కార్పొరేట్ శక్తిలా పెరిగిపోయి గందరగోళంగా మారిందన్నారు. ఎవరేం చేస్తారో తెలియకుండా టికెట్లు అమ్ముకునే స్థాయికి ఎదిగిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరానని, పార్టీ గెలుపు కోసం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నామన్నారు. నిస్వార్థపరుడు సేవచేసే సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**ఎమ్మెల్యేగా కాదు..**
**మీ ఇంటి మనిషిగా సేవచేస్తా..సండ్ర**

సత్తుపల్లి నియోజకవర్గంలో మీ ఆదరాభిమానాలతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశా... సత్తుపల్లి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దా.. తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వాత సత్తుపల్లి ఎలా అభివృద్ధి చెందిందో ఒక్కసారి ఆలోచించుకోండి.. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ఎమ్మెల్యేగా కాకుండా మీ ఇంటి మనిషిగా సేవ చేస్తానని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్య ర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తాపీ యూనియన్ నాయకులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఈ భవన నిర్మాణంలో తాను కూడా పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఎన్నికలప్పుడు వచ్చే మాయగాళ్లను నమ్మకుండా మీ మధ్యన ఉంటూ అభివృద్ధి చేస్తున్న నాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, కొర్రపాటి సాల్మన్‌రాజు, గోళ్ల అప్పారావు, మోరంపూడి వెంకటేశ్వరరావు, రఫీ, తాపీ యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు.

**ఆలోచించి ఓటేయండి: సంభాని**

సత్తుపల్లి, నవంబర్ 19: సత్తుపల్లి మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని చూసి ఆలోచించి ఓటేయాలని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 6వ వార్డులో సండ్ర వెంకటవీరయ్యతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసింది శూన్యమని, 50 ఏళ్లు పాలించినా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కష్టాలకు కారణమైందన్నారు. సండ్ర మాట్లాడుతూ మూడుసార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని, నాల్గోవసారి బరిలో ఉన్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, కోనేరు నాని, చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి చూసి ఆశీర్వదించండి .. బండి**

వేంసూరు, నవంబర్19: సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేసిన అభివృద్ధి చూసి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సండ్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బీమవరం, లింగపాలెం, రాయుడుపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేస్తున్న సండ్రకు మీ దీవెనలలు కావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మారోజు సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

**సండ్ర సతీమణి మహాలక్ష్మి ప్రచారం**

సత్తుపల్లి, నవంబర్ 19: బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీర య్య గెలుపు కోసం ఆయన సతీమణి మహాలక్ష్మి ఆదివారం పట్టణంలో గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆమె వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వన మా వాసు, మల్లూరు అంకమరాజు, మల్లూరు పద్మావతి, మేకల భవానీ, రాజేశ్వరి ఉన్నారు.

**తండ్రి గెలుపు కోసం తనయుల ప్రచారం**

సత్తుపల్లి రూరల్, నవంబర్ 19: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం ఆయన కుమారులు భార్గవ్, తేజ ఆదివారం మండలంలోని కాకర్లపల్లిలో విస్తృతంగా పర్యటించి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెద్దిరాజు, దేవరపల్లి సత్యనారాయణ, కంచర్ల నాగేశ్వరరావు, రమాదేవి పాల్గొన్నారు.

**టీబీజీకేఎస్ విస్తృత ప్రచారం**

సత్తుపల్లి రూరల్, నవంబర్ 19: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆదివారం సింగరేణి కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికులు, ఉద్యోగులకు ఎంతోమేలు చేశారన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే సింగరేణి మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చెన్నకేశవులు, సాగర్, క్రాంతి, నాగాచారి, యూసఫ్ ఖాన్, సురేశ్, రఫీ, కౌన్సిలర్ అద్దంకి అనిల్ పాల్గొన్నారు.

**ఎడ్లబంజరలో..**

పెనుబల్లి, నవంబర్19: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం ఆదివారం మండలంలోని ఎడ్లబంజరలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూడండి కారు గుర్తుకు ఓటు వేయండి అంటూ ప్రతి ఓటరును అభ్యర్థించారు.

**30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక**

వేంసూరు, నవంబర్ 19: మండలంలోని చౌడవరం ఎస్సీ కాలనీలోని కాంగ్రెస్‌కు చెందిన 30 కుటుంబాలు సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సండ్ర గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సండ్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, గొర్ల సత్యనారాయణరెడ్డి, గాయం రాంబాబు, రావూరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**హెటిరో సైన్యం ప్రచారం**

సత్తుపల్లి, నవంబర్ 19: బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మండలంలోని రేజర్లలో బీఆర్ఎస్ నాయకులు, హెటిరో సైన్యం ర్యాలీ నిర్వహించింది. రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి ఆదేశాల మేరకు స్వచ్ఛందంగా హెటిరో సంస్థ ఉద్యోగులు గ్రామంలో ఇంటింటికెళ్లి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భీమిరెడ్డి గోపాలరెడ్డి, గొర్ల వెంకటరెడ్డి, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నంధ్యాల వెంకటరెడ్డి, గుర్రాల సురేష్, మిక్కిలి వెంకటేశ్వరరావు, కంభంపాటి రాంబాబు, మద్దికుంట్ల శ్రీనివాసరావు, హెటిరో ఉద్యోగులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







వేంసూరు: లింగపాలెంలో మాట్లాడుతున్న బండి పార్థసారథిరెడ్డి, పెనుబల్లి: ఎడ్లబంజరలో.. వేంసూరు: పార్టీలో చేరిన వారితో సండ్ర, సత్తుపల్లి రూరల్: సింగరేణి క్వార్టర్స్ వద్ద టీబీజీకేఎస్ నాయకులు, సత్తుపల్లి: రేజర్లలో హెటిరో సైన్యం ర్యాలీ

## కాకతీయ షుగర్స్‌లో చెరుకు క్రషింగ్ ప్రారంభం

కల్లూరు, నవంబర్ 19: కల్లూరులోని కాకతీయ షుగర్స్ ఫ్యాక్టరీలో 2023-24 సీజన్‌కు సంబంధించి చెరుకు క్రషింగ్‌ను వైస్ ప్రెసిడెంట్ చల్లగుళ్ల నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సీజన్‌కు 1.30 లక్షల చెరుకును గానుగ ఆడేందుకు నిర్ణయించామన్నారు. పాత జోన్‌లు అశ్వారావుపేట, వైరా, మధిర, ఎర్రుపాలెం మండలాలు ఫ్యాక్టరీ పరిధిలోకి వచ్చాయన్నారు. ఈ ఏడాది రైతులకు చెరుకు ధర టన్ను రూ.3,200లుగా నిర్ణయించామన్నారు. 2023-24 చెరుకు నాటే రైతులు నాలుగున్నర అడుగుల దూరం నాటిన రైతులకు ఎకరాకు రెండు టన్నుల విత్తనాలు ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు. దూరప్రాంతాల నుంచి చెరుకు రవాణా చేసే జోన్ రైతులకు 55 కిలోమీటర్ల దూరం దాటాక ప్రతి టన్నుకు ప్రతి కిలోమీటర్‌కు ఉచిత రవాణా సదుపాయం ఏర్పాటు చేశామని, రైతులందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ ఇంజినీర్ రఘునాథబాబు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



చెరుకు క్రషింగ్‌ను ప్రారంభిస్తున్న
కాకతీయ షుగర్స్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు

## గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మధిర రూరల్, నవంబర్19: బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం విస్తృత ప్రచారం చేపట్టారు. ఖాజీపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు షేక్ అజీమ్, షేక్ అక్బల్, అంజత్‌ఖాన్, సుభాని, పాషా, తదితరులు పాల్గొన్నారు.



మధిర రూరల్: ఖాజీపురంలో